# నిజాంపేట్ సర్కిల్ లో దోమల నివారణకు చెరువుల్లో గుర్రపు డెక్కలను తక్షణమే తొలగించాలి



**నిజాంపేట్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని పలు చెరువుల్లో పెరుగుతున్న దోమల సమస్యపై స్థానిక ప్రజలు మరియు నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు. పాపయ్య కుంట, తురక చెరువు, బాచుపల్లి పెద్ద చెరువు, మేడికుంట, పత్తికుంట వంటి చెరువుల్లో సమీప కాలనీల నుండి డ్రైనేజ్ నీరు చేరడం వల్ల పరిస్థితి మరింత విషమంగా మారింది. అదేవిధంగా చెరువులు అంతా గుర్రపు డెక్క (వాటర్ హైసింత్)తో కప్పుకు పోవడంతో దోమలు విపరీతంగా పెరిగి, ప్రజలు రాత్రిళ్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ చెరువుల నీరు ప్రగతి నగర్ లోని అంబేర్ చెరువులో కలవడం వల్ల ప్రగతి నగర్, నిజాంపేట్, హైదర్ నగర్ ప్రాంతాల్లో దోమల సమస్య మరింత పెరుగుతోంది. ఈ నేపథ్యంలో సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేసి క్రింది అంశాలను కోరారు: చెరువుల్లోని గుర్రపు డెక్కను తక్షణమే తొలగించడం ఐదు చెరువుల అభివృద్ధికి నిధులు కేటాయించడం డ్రైనేజ్ నీరు చెరువుల్లోకి చేరకుండా డైవర్షన్ వ్యవస్థ ఏర్పాటు ఎస్టిపి (రూ)ల ఏర్పాటు వాకింగ్ ట్రాక్‌ల అభివృద్ధి ద్వారా చెరువులను శుభ్రమైన నీటి వనరులుగా మార్చడం దీనిపై స్పందించిన అధికారులు అంబేర్ చెరువు, తురక చెరువుల అభివృద్ధి పనులకు త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. అదేవిధంగా దోమల నివారణ కోసం గుర్రపు డెక్క నియంత్రణకు రసాయన స్ప్రేలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, అరుణ్ రావు, కృష్ణారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, పాండు తదితరులు పాల్గొన్నారు. ప్రజలు ఈ చర్యలు త్వరితగతిన అమలు అవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# తోట నరేష్ పటేల్ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ ప్రా శిక్షణ లో దమ్మాయిగూడ బీజేపీ నాయకులు




**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మైగూడ బీజేపీ నాయకులు పండిట్ దీన్ దయాళ్ ప్రా శిక్షణ కార్యక్రమం ఘట్కేసర్ సర్కిల్ లో మండల,జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో దమ్మైగూడ బీజేపీ నాయకులు అధ్యక్షులు తోట నరేష్ ఆధ్వర్యంలో పాల్గొనడం జరిగింది .


# మేడ్చల్‌లో బీజేపీ నాయకుల ప్రీవెంటివ్ అరెస్టులు






**మేడ్చల్ వాస్తవ తెలంగాణ డైలీ న్యూస్:** మేడ్చల్: రాష్ట్రంలో అవినీతి, అరాచక పాలన కొనసాగుతోందని ఆరోపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయడానికి భారతీయ జనతా పార్టీ ఇచ్చిన అసెంబ్లీ ముట్టడి పిలుపు నేపథ్యంలో మేడ్చల్ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యగా మేడ్చల్ పోలీసులు బీజేపీ నాయకులను ప్రీవెంటివ్ అరెస్ట్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లంపేట గౌరారం జగన్ గౌడ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి కంచుగంట మహేష్, యువమోర్చ అధ్యక్షుడు వాచుపల్లి శ్రీనివాస్ ముదిరాజ్, బూత్ అధ్యక్షుడు హరిప్రసాద్ గౌడ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకుని మేడ్చల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా జగన్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజలకు ఉపశమనం కలిగించాల్సిన ప్రభుత్వం, పన్నులను పెంచుతూ వారి నడ్డి విరుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలను పక్కన పెట్టి, తప్పుదోవ పట్టించే విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజల కోసం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. పోలీసుల ప్రీవెంటివ్ అరెస్టులతో మేడ్చల్ ప్రాంతంలో రాజకీయ ఉద్రిక్తత నెలకొనగా, పరిస్థితిని అదుపులో ఉంచేందుకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

# ప్రజావాణిలో వివిధ సమస్యలపై వినతి పత్రాలను స్వీకరించిన డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి........




**కుత్బుల్లాపూర్ ,కొంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** సోమవారం రోజున సిఎంసీ, కొంపల్లి సర్కిల్--56 కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి ప్రజల నుండి వినతులను స్వీకరించారు. కార్యక్రమంలో మొత్తం 6 వినతి పత్రాలు (అప్లికేషన్లు) స్వీకరించబడినవి. 1. సూరారం కాలనీ మరియు సాయిబాబా నగర్ ఇంటర్నల్ లింక్ రోడ్ వేసి రోడ్డుపై ఉన్న రాళ్లు మట్టి వ్యర్థ పదార్థాల గురించి 2. మహాలక్ష్మి లేఅవుట్ దూలపల్లి నందు డ్రైనేజ్ మరియు వీధిదీపాల సమస్య గురించి 3. అనధికార నిర్మాణాల గురించి సిద్ధి వినాయక రెసిడెన్సి జయభేరి కాలనీ కొంపల్లి గురించి 4. ఆస్తి పన్ను సవరణ గురించి 5. సూరారం కాలనీలోని 60 గజాలలో సర్వేనెంబర్ 127 లో మ్యుటేషన్ గురించి 6. దేవేందర్ కాలనీ కొంపల్లి లో గల ఒక ఇంటి నంబర్ సమస్య గురించి స్వీకరించిన వినతులను సంబంధిత శాఖ అధికారులకు పంపించి, త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. అధికారులు ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకొని, నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

# అమర వీరుడు భగత్ సింగ్ 95వ వర్ధంతికి జనసేన నాయకులు రవి రాజ్ రాథోడ్,వై రమేష్..



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర అమర వీరుడు భగత్ సింగ్ 95వ వర్ధంతి పురస్కరించుకొని జనసేనా నాయకులు రవిరాజ్ రాథోడ్, వై.రమేష్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ దేశం కోసం తన ప్రాణాలను త్యాగం చేసి యువతకు మార్గదర్శకుడిగా నిలిచారని తెలిపారు. ఆయన దేశభక్తి, ధైర్యం, త్యాగం ప్రతి భారతీయుడికి ప్రేరణగా ఉండాలని అన్నారు.నేటి యువత భగత్ సింగ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇటువంటి మహనీయుల త్యాగాల వల్లే మనకు స్వేచ్ఛ లభించిందని, వారి సేవలను ఎప్పటికీ మరువకూడదని వారు పేర్కొన్నారు.

# అంగన్వాడి టీచర్లకు హెల్పర్లకు 26000/- వేతనం ఇవ్వాలి!!. సిఐటియు టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా..



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా సోమవారం తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ కలెక్టర్ ఆఫీస్ వద్ద యూనియన్ అధ్యక్షురాలు జి సునీత అధ్యక్షత వహిస్తూ ధర్నా నిర్వహించారు. అనంతరం విన్నాధిపత్రం కలెక్టర్, డి. డబ్ల్యూ.ఓ.కి ఇచ్చారు.ఈ ధర్నాలో యూనియన్ కార్యదర్శి బి శోభారాణి కార్యదర్శి జ.సునీత మాట్లాడుతూ అంగన్వాడి టీచర్ మరియు హెల్పర్స్ లో కార్మికులను గుర్తించాలని 26 వేల రూపాయలు జీతం ఇవ్వాలని వాళ్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో 18,000 ఇస్తామని రిటైర్మెంట్ బెనిఫిట్ మరియు పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చారు కానీ కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన తర్వాత రెండేళ్లు దాటిన ఇప్పటివరకు మేనిఫెస్టోలో పేర్కొన్న డిమాండ్స్ ఇవ్వలేదని చెప్పారు రాష్ట్రాల్లో ఉన్న అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ఆన్లైన్ పేరు మీద చాలా ఇబ్బంది పడుతున్నామని 16 గంటలు నుండి 18 గంటల దాకా పనిచేస్తున్నామని వీరికి కావాల్సిన ఆన్లైన్ సౌకర్యాలు ఫోన్ గాని రీఛార్జ్ డబ్బులు గానీ ఇవ్వడంలేదని చెప్పారు అంగన్వాడి సెంటర్ అద్దె పది నెలలు దాకా ఇవ్వకుండా సెంటర్ ఎలా నడపాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ప్రతినెల ఇవ్వాలని జీతం ఇవ్వాలని ఇవ్వకపోతే సమ్మెకు పూనుకుంటామని హెచ్చరించారు నూతన విద్యా విధానం పేరుతో ఐసిడిఎస్ ని నాశనం చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఎన్ఐటి 20 20 చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం చేయాలని 2026 ఎడ్యుకేషన్ పాలసీ ను సవరించాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో ప్రైమరీ పీఎం శ్రీ విద్యను అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించాలని కోరారు దీనికి సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు సుప్రీంకోర్టు ప్రకారం అంగన్వాడీ టీచర్లకు రాష్ట్రంలో రిటైర్మెంట్ బెనిఫిట్ చెల్లించాలని డిమాండ్ చేశారు కాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని 2017 నుండి ఇంక్రిమెంటు ఇంచార్జ్ అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి శివరాణి జిల్లా నాయకులు శ్రీలత ,రాణి,షైన్ , సి ఐ టి యూ జిల్లా కార్యదర్శి ఎ.అశోక్ , లింగ స్వామి పాల్గొన్నారు.

# జీడిమెట్లలో అక్రమ వైన్ షాప్ పై అధికారుల మౌనం ఎందుకు...




**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....**జీడిమెట్ల సర్కిల్ పరిధిలోని వెన్నెలగడ్డ కాలనీలో అనుమతులు లేకుండా నిర్మించిన షెడ్డులో వైన్ షాప్ నిర్వహణ జరుగుతుండటం పై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణానికి సరైన అనుమతులు లేకపోయినా, ఎక్సైజ్ శాఖ అధికారులు ఎలా అనుమతులు మంజూరు చేశారన్నది కీలక ప్రశ్నగా మారింది. ఈ విషయంపై గత మూడు వారాలుగా కాలనీవాసులు డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్, జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ శాఖ కార్యాలయాలకు వరుసగా ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ ఎటువంటి స్పందన లభించలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సోమవారం కుత్బుల్లాపూర్ జోన్ కార్యాలయాన్ని ఆశ్రయించి సమస్యను వివరించినా చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. గత సోమవారం జోనల్ కమిషనర్ స్వయంగా స్థలాన్ని పరిశీలిస్తానని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు సందర్శించకపోవడం ప్రజల్లో అసంతృప్తిని పెంచింది. దీంతో కాలనీవాసులు ఈరోజు ఫిర్యాదు లేఖలతో జోన్ కార్యాలయం వద్ద నిరసనకు దిగారు."అనుమతుల్లేని షెడ్డులో వైన్ షాప్ నిర్వహణ ఎలా సాధ్యమవుతోంది? అధికారులు ఎవరి కోసం పనిచేస్తున్నారు?" అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ దుకాణం కారణంగా మహిళలు, పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాత్రి వేళల్లో అసాంఘిక కార్యకలాపాలు పెరుగుతున్నాయని వారు తెలిపారు. అధికారుల నిర్లక్ష్యంపై మండిపడిన కాలనీవాసులు, వెంటనే సమగ్ర విచారణ జరిపి అక్రమంగా నడుస్తున్న వైన్ షాప్‌ను మూసివేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే తమ ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

**విశ్లేషణ:** నిర్మాణ అనుమతులు లేని షెడ్డులో వ్యాపారం కొనసాగుతుండగా, ఎక్సైజ్ అనుమతులు ఎలా మంజూరు అయ్యాయన్న అంశం చర్చనీయాంశమైంది. సంబంధిత శాఖల మధ్య సమన్వయం లోపం లేదా నిర్లక్ష్యం కారణమా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల భద్రత, న్యాయం దృష్ట్యా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# కలెక్టర్ ను కలిసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి



**వాస్తవ తెలంగాణాడైలీ న్యూస్ /**.కంటోన్మెంట్ మల్కాజ్‌గిరి నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ శ్రీ మాను చౌదరి (ఐఏఎస్) గారిని మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సంబంధిత సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రాలు సమర్పించారు.

**చర్చించిన ముఖ్య అంశాలు:** ఆర్కే పురం ఆర్‌ఓబి నిర్మాణం నేపథ్యంలో ఆర్మీ డిఫెన్స్ భూమిలో నివసిస్తూ ఇల్లు కోల్పోయే పేద ప్రజలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు చేయాలని . మచ్చ బొల్లారం డివిజన్ హిందూ స్మశానవాటికలో ఉన్న గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ కోసం ఆర్మీ డిఫెన్స్ భూమిలో ఒక ఎకరం స్థలం కేటాయించాలని . తెలంగాణ వైదిక బ్రాహ్మణ సంఘానికి స్థలంకేటాయించాలని లి మౌలాలి, గౌతమ్ నగర్ డివిజన్‌లోని ఏకలవ్య నగర్ ప్రాంతాల్లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాపనకు స్థలం కేటాయించాలని . గౌతమ్ నగర్ డివిజన్‌లోని ఏకలవ్య నగర్ అభివృద్ధికి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మంజూరు చేయాలని . హిల్ టాప్ కాలనీ కమిటీ హాల్‌లో బస్తీ దవాఖాన ఏర్పాటు చేయాలని . మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో అసంపూర్ణంగా ఉన్న కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని . వెంకటాపురం డివిజన్ యాదమ్మ నగర్‌లో నివసిస్తున్న పేద ప్రజలకు బల్క్ విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయాలని . బాబు జగ్జీవన్ రామ్ మరియు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించాలని మరియు సహకారం అందించాలని . ఎస్సీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు, ఎమ్మెల్యే ప్రతిపాదించిన అంశాలపై సానుకూలంగా స్పందించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, సంబంధిత కాలనీల ప్రజలు, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ - బకాయిల చెల్లింపులలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని వీడి వెంటనే బకాయిలను చెల్లించాలి : బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ...



**కుత్బుల్లామూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....**తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు 2026–27 ల్లో ఐదవ రోజు నిర్వహించిన ప్రశ్నోత్తరాలలో భాగంగా "రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు – పెండింగ్ బకాయిల చెల్లింపు" లపై బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగుల గొంతుకై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాష్ట్రంలోని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు తమకు అందాల్సిన బెనిఫిట్స్ – బకాయిల చెల్లింపు పై ధర్నాలు చేస్తూ ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు 30 – 40 సంవత్సరాలు తమ జీవితాన్ని ధారపోసి రాష్ట్ర అభివృద్ధిలో, రాష్ట్ర ప్రగతిలో భాగస్వామ్యులై ప్రభుత్వం వద్ద రూపాయి, రూపాయి కూడ పెట్టుకున్న డబ్బులను చెల్లించడంలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య విధానాలతో ఉద్యోగులలో ఒక అభద్రత భావం ఏర్పడింది.ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగులను చిన్న చూపు చూస్తా ఉంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వెంటనే సిపిఎస్ విధానానికి బదులు ఓపీఎస్ విధానాన్ని తీసుకొస్తామని చెప్పి అధికారంలోకి వచ్చినాక ఎక్కడ దాని ప్రస్తావనే లేదు. గతంలోనే పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులకు పదివేల కోట్ల బకాయిలు ఉన్నట్లు ప్రభుత్వమే చెప్పింది, నెలకు 700 కోట్లు ఇస్తామన్న దానిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి. రిటైర్డ్ ఉద్యోగులు ప్రతిసారి కోర్టులను ఆశ్రయిస్తేనే, కోర్టు మార్గదర్శకత్వంలోనే బకాయిలను పొందే పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడింది. దాదాపు 30 మంది రిటైర్డ్ ఉద్యోగులు చనిపోయారు. ఇందులో భాగంగా ఉప ముఖ్యమంత్రి సొంత జిల్లా ఆయన ఖమ్మం జిల్లాకు చెందిన మైసయ్య అనే పోలీసు ఉద్యోగి ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్ లు రాక ఆరోగ్యం బాగా లేక చనిపోగా, జనగామ జిల్లాకు చెందిన శ్రీనివాస్ అనే ఉద్యోగి తమ గోడును మా నాయకులు హరీశ్ రావు దృష్టికి తీసుకురాగా హరీష్ రావు మాట్లాడిన తర్వాతనే 29 లక్షల రూపాయల బకాయిలను చెల్లించారు.ఇకనైనా ప్రభుత్వం పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులకు భరోసా ఇచ్చేలా "ప్రభుత్వ ఉద్యోగుల బెనిఫిట్స్ – బకాయిల చెల్లింపు" లపై స్పష్టమైన సమాధానం చెప్పాలి.

